క్లుప్తంగా

'స్పందన' అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్



నూజివీడు: స్పందన అర్జీల పరిష్కారంలో అలసత్వం వహించే అధికారులపై చర్యలు తప్పవని, అర్జీలను గడువులోగా పరిష్కరించాలని సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ హెచ్చరించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించిన ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ స్పందనలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. 16 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. డీఎల్‌డీఓ వెంకటరత్నం, ఏసీడీపీఓ నాగేశ్వరి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ భాస్కరరెడ్డి పాల్గొన్నారు.

వృద్ధుల సేవా కేంద్రం ప్రారంభం



విస్సన్నపేట: స్థానిక ఇందిరానగర్‌లో రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలు, వృద్ధులు, అనాథలు, వికలాంగుల సేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, సర్పంచ్ సాధుపాటి నాగమల్లేశ్వరి, కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, వైఎస్సార్ సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివబాజీ, పట్టణ అధ్యక్షుడు కుటుంబరావు, సేవా కేంద్రం నిర్వాహకుడు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సీసీ రహదారికి శంకుస్థాపన



ముసునూరు: జగనన్న పాలనలో శివారు గ్రామాల్లో సైతం రహదారులు సుందరమయంగా మారుతున్నాయని సర్పంచ్ పేరం కృష్ణ అన్నారు. మండలంలోని లోపూడి శివారు బాసవరప్పాడులో పంచాయతీరాజ్ నిధులు రూ.12.65 లక్షలతో 230 మీటర్ల పొడవున నిర్మిస్తున్న అంతర్గత సీసీ రహదారి పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఉప సర్పంచ్ ముప్పా బాబూరావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు బి.నరసింహారావు, నాయకుడు కొండలరావు, వార్డు సభ్యుడు రమేష్, సుబ్బారావు, శోభన్ పాల్గొన్నారు.

ఘనంగా లక్ష కుంకుమార్చన

గంపలగూడెం: ముత్తైదువతనం, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కల్పించాలని కోరుకుంటూ దుర్గాదేవి అమ్మవారికి మహిళలు లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని రెండో రోజు మంగళవారం గంపలగూడెంలో ఘనంగా నిర్వహించారు. దసరా సందర్భంగా స్థానిక గాంధీ సెంటర్లో ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా లక్ష కుంకుమార్చన చేపట్టారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష

గంపలగూడెం: జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌లో భాగంగా మంగళవారం గంపలగూడెంలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వై.పిచ్చిరెడ్డి తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు గ్రామ సచివాలయం వద్ద నిర్వహించే కార్యక్రమంలో గంపలగూడెం, ఊటుకూరు పీహెచ్‌సీ వైద్యులు, స్పెషలిస్టు డాక్టర్లు పాల్గొని రోగులకు వైద్యసేవలు అందజేస్తారని పేర్కొన్నారు.

కొండపర్వలో..

విస్సన్నపేట: మండలంలోని కొండపర్వ సచివాలయం పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ సోమవారం తెలిపారు. శిబిరంలో ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

బాల్య వివాహాలను అరికడదాం

చాట్రాయి: బాల్య వివాహాలను అరికడదాం అంటూ మండల వెలుగు, ఐసీడీఎస్, డీఆర్‌డీఏ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం చాట్రాయి సెంటర్‌లో ర్యాలీ నిర్వహించారు. బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్, బాల్య వివాహాల రహిత భారత్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం శేఖర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గాయత్రీ దేవి పాల్గొన్నారు.

బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

ముసునూరు: బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఎంపీడీఓ జి.రాణి పిలుపునిచ్చారు. ముసునూరులో బాల్య వివాహాల నిర్మూలనపై సోమవారం అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కట్టుబడి, బాల్య వివాహ రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ దాసరి సుధ, ఈఓపీఆర్డీ సత్యనారాయణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే రక్షణనిధి



గంపలగూడెం మండలం గుళ్లపూడిలో జగనన్న సురక్ష వైద్యశిబిరంలో వృద్ధుడి బీపీని గమనిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి



నర్సింహరావుపాలెంలో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు



మైలవరంలో రోగులకు కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్

గుళ్లపూడి(గంపలగూడెం): ప్రజల ఆరోగ్య భద్రతకు రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణనిధి తెలిపారు. గంపలగూడెం మండలం గుళ్లపూడిలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రత్యేక ఆరోగ్య క్యాంప్ నిర్వహణలో భాగంగా ముందుగా గ్రామాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితిపై ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లచే సర్వే చేసి వారు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను నమోదు చేశారన్నారు. తదుపరి నిర్వహించే క్యాంప్‌లో నిపుణులైన వైద్యులతో రోగులను పరీక్షించటమే కాకుండా అవసరమైన పరీక్షలను కూడా చేయనున్నట్లు పేర్కొన్నారు. రోగులకు మేలిరకమైన మందులను ప్రభుత్వం క్యాంప్‌లో పంపిణీ చేస్తోందన్నారు. రోగులు ప్రభుత్వం సరఫరా చేసే మందులను నమ్మకంతో క్రమం తప్పకుండా వినియోగించి ఆరోగ్యవంతులు కావాలన్నారు. రోగులకు ఎమ్మెల్యే మందుల పంపిణీ చేశారు. గంపలగూడెం, ఊటుకూరు పీహెచ్‌సీలకు చెందిన వైద్యులు శృతి, సురేష్, భానుతేజ పిల్లల వైద్యనిపుణులు వాసవిలు 752మంది రోగులను పరీక్షించి ఇంటి వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు కే శామ్యూల్, సర్పంచ్ పోట్రు వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు అద్దంకి విశ్వనాథం, సొసైటీ అధ్యక్షుడు పోట్రు శశాంక్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు, నాయకులు పోట్రు ముత్తయ్య, పీ సత్యం, సీహెచ్ నర్సారెడ్డి, జీ చెన్నకేశవరెడ్డి, బొల్లా కరుణాకరరావు, ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, ఎంఈఓ పీవీడీఎల్ నరసింహారావు పాల్గొన్నారు.

విజయవంతంగా అమలు

మునుకుళ్ల(తిరువూరు రూరల్): పేదలకు మెరుగైన వైద్యసేవలను అందించి ఆరోగ్యాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతంగా అమలు చేస్తోందని తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణనిధి తెలిపారు. తిరువూరు మండలం మునుకుళ్లలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. తిరువూరు ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, ఎంపీపీ గద్దల భారతి, జెడ్పీటీసీ సభ్యుడు వై రామచంద్రారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు గోపిరెడ్డి, సర్పంచ్ శిరి లక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు వెంకటకృష్ణ పాల్గొన్నారు.

చాట్రాయిలో..

చాట్రాయి: పేదల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు స్పష్టం చేశారు. మండలంలోని నర్సింహరావుపాలెంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన సోమవారం ప్రారంభించి మాట్లాడారు. కుటుంబంలోని ప్రతి వ్యక్తీ ఆరోగ్యంగా ఉండాలన్న ఆలోచనతో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికీ వైద్య సిబ్బందిని పంపి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని తగిన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. అనంతరం 387 మందికి డాక్టర్లు వైష్ణవి, కిరణ్మయ్, విజయలక్ష్మి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీ కో–ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, సర్పంచ్ విస్సంపల్లి ప్రశాంతి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకుడు వాసు, తహసీల్దార్ విశ్వనాథరావు, ఎంపీడీఓ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం

నూజివీడు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని దేవరగుంట సర్పంచ్ పల్నాటి అనూష అన్నారు. మండలంలోని దేవరగుంట జెడ్పీ హైస్కూల్ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ డీవీఎస్ యల్లారావు, ఎంపీటీసీ సభ్యుడు నక్కా శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు పల్నాటి రఘు, సొసైటీ అధ్యక్షుడు గంగాధరరావు పాల్గొన్నారు.

జి.కొండూరులో..

జి.కొండూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, అందిస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ అన్నారు. మండలంలోని వెల్లటూరులో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని స్థానిక నాయకులతో కలిసి ఎంపీపీ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా కమిటీ జిల్లా సభ్యుడు కాజా బ్రహ్మయ్య, సర్పంచ్ వేల్పూరి సుజానమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నెల్లూరి లీలాశ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకుడు జీఎంఎస్‌వీ కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

ఏ.కొండూరులో..

ఏ.కొండూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని మాధవరంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మహేష్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కాలసాని చెన్నారావు, నాయకులు కే. వైకుంఠరావు, దాసరి సతీష్, ఏ. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సంతృప్తికరంగా వైద్య సేవలు

మైలవరం: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు సంతృప్తికరంగా వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. మైలవరంలోని గ్రామ సచివాలయం–1 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఇంటి ముంగిటకే వైద్య సేవలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అన్నారు. వైద్య శిబిరాలకు భారీగా జనం వచ్చి అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు మందులు తీసుకుంటున్నారని తెలిపారు. వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఫ్యామిలీ డాక్టర్ ద్వారా ఫాలోఅప్ చేయిస్తున్నారని, పెద్ద చికిత్సలు అవసరమైన వారికి నెట్‌వర్క్ ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ కార్డుల్లేని అర్హులైన వారికి ఆరోగ్య శిబిరాల్లో కార్డులు మంజూరు చేస్తున్నారని

పుట్రేలలో..

పుట్రేల (విస్సన్నపేట): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరం అని ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని పుట్రేల గ్రామ సచివాలయం–2 పరిధిలో సచివాలయం వద్ద సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఎంపీడీఓ ఎస్ వెంకటరమణ, వ్యవసాయ సలహామండలి జిల్లా చైర్మన్ దోర్నాల దామోదరరెడ్డి, సర్పంచ్ స్వాతి, సొసైటీ అధ్యక్షుడు భీమిరెడ్డి సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో..

రెడ్డిగూడెం: ప్రజల ఆరోగ్య సమస్యలకు స్థానికంగానే స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా చికిత్స అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ ధ్యేయమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. రెడ్డిగూడెం మండలంలోని నరుకుళ్లపాడులో సోమవారం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో సైతం మండలానికి ఒక గ్రామం చొప్పున ప్రతి రోజూ వైద్య శిబిరాలు జరుగుతున్నాయన్నారు. శిబిరానికి వచ్చే వారికి పరీక్షలు నిర్వహించేందుకు శిబిరంలో ఇద్దరి నుంచి నలుగురు స్పెషలిస్టు వైద్యులు అందుబాటులో ఉంటున్నారన్నారు. ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు విజయభాస్కరరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికారి ప్రతినిధి కిరణ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ నూనె అప్పిరెడ్డి, మండల కన్వీనర్ తిరుపతిరావు పాల్గొన్నారు.

పేదలకు వరం ఆరోగ్య సురక్ష

ఆగిరిపల్లి: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు పేదల పాలిట వరమని ఎంపీపీ గొల్ల అనూష అన్నారు. మండలంలోని అడవినెక్కలం హైస్కూల్ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వీరబాబు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పలగాని నరసింహారావు, సర్పంచ్ వేము రాజు, తహసీల్దార్ ఉదయ భాస్కర్, ఎంపీడీఓ పి.శంకరరావు, ఎంఈఓ ఆనంద్‌కుమార్, సొసైటీ చైర్మన్ మొక్కపాటి శ్రీనివాసరావు, నాయకులు తోటకూర గోపి, లింగమనేని శివరామకృష్ణ, గొల్ల ఇస్సాకు, నండూరి భాస్కర్ ప్రసాద్ పాల్గొన్నారు.



నూజివీడు మండలం దేవరగుంటలో వైద్య పరీక్ష చేయించుకుంటున్న సర్పంచ్ అనూష



జి.కొండూరు మండలంలోని వెల్లటూరులో శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ



రెడ్డిగూడెం మండలం నరుకుళ్లపాడులో సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత



ఏ.కొండూరు మండలం మాధవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్డులు అందజేస్తున్న నాయకులు



పుట్రేలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు

చాట్రాయి: ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలను అందించడం కోసం ప్రతి గ్రామంలో సచివాలయ వ్యవస్థను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చారని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు స్పష్టం చేశారు. మండలంలోని చీపురుగూడెంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, వెల్‌నెస్ సెంటర్ రైతు భరోసా కేంద్రం భవనాలను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సచివాలయాల ద్వారా ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు త్వరితగతిన అందుతున్నాయని చెప్పారు. రాజకీయాలకతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నామన్నారు. వెల్‌నెస్ కేంద్రం ద్వారా ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందిస్తున్నామని, రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సరఫరా చేస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. అనంతరం గ్రామంలో నూతనంగా రూ.35 లక్షలతో నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీ కో ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, సర్పంచ్ సరోజని, ఎంపీటీసీ స్వరూపరాణి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు జగన్‌మోహనరావు, వైఎస్సార్ సీపీ నాయకులుబాబ్జీ, శ్రీనివాసరావు, వెంకటేశ్వరావు, చెన్నారావు, వాసు, తహసీల్దార్ విశ్వనాథరావు, ఎంపీడీఓ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



చీపురుగూడెంలో నూతన భవనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు

రైతులకు ప్రభుత్వానికి మధ్య వారధులు ఆర్బీకేలు

రాయనపాడు(విజయవాడరూరల్): అన్నదాతల ఆధునిక దేవాలయాలుగా పేరుగాంచిన రైతుభరోసా కేంద్రాలు ప్రభుత్వానికి రైతులకు మధ్య వారధిగా విస్తృత సేవలు అందిస్తున్నాయని ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ అన్నారు. రాయనపాడు గ్రామంలో 21.80 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కాటంనేని పూర్ణచంద్రరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మట్లాడుతూ రైతు పంట పండించడానికి అవసరమైన విత్తనాలు దగ్గర నుంచి వ్యవసాయ పంటలు విక్రయించే వరకు రైతుభరోసా కేంద్రాల్లో సేవలందుతున్నాయన్నారు. దేశానికి ఆదర్శంగా రైతుభరోసా కేంద్రాలు పని చేస్తున్నాయన్నారు. ఈ క్రాప్ బుకింగ్, రైతు సంక్షేమ పథకాల అమలులో ఆర్బీకేలు క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాయన్నారు.

రూ. కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి

గత ప్రభుత్వం కంటే జగనన్న పాలనలో, తన హయాంలో రూ.వెయ్యి కోట్లు వెచ్చించి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశామని ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ తెలిపారు. దేవినేని ఉమా అభూత కల్పనలు ప్రచారం చేస్తూ శునకానందం పొందుతుంటాడన్నారు. వైఎస్సార్ కాలనీ వాసుల గురించి తాను అనని మాటలు అన్నట్లుగా దేవినేని ఉమా తప్పుడు ప్రచారం చేశాడన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కాటంనేని కల్యాణి, ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి, జెడ్పీటీసీ సభ్యుడు కె.సువర్ణరాజు పాల్గొన్నారు.



రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్

ప్రభుత్వ ఖాజీగా పెదనాగులు నియామకం

కాచవరం(ఇబ్రహీంపట్నం): మండలంలోని కాచవరం క్లస్టర్ ప్రభుత్వ ఖాజీగా దాములూరు గ్రామానికి చెందిన మసీదు మతగురువు షేక్ పెదనాగులు నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి వెలువడిన ఉత్తర్వులు ఆయన సోమవారం అందుకున్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ జిల్లా ఖాజీగా ఒకరు ఉండేవారు. ప్రధాన మసీదులు, దర్గాలు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం క్లస్టర్ వారీగా ఖాజీల నియామకం చేపట్టింది. రూరల్ గ్రామాలకు తొలిసారిగా ఖాజీని నియమించడంపై ముస్లింలు హర్షం వ్యక్తం చేశారు. పలువురు మతగురువులు, ముస్లిం పెద్దలు పెద నాగులును సత్కరించి అభినందనలు తెలియజేశారు.



ఖాజీగా నియమితులైన పెదనాగులును సత్కరిస్తున్న ముస్లిం గురువు

గాయత్రీదేవి అలంకారంలో అమ్మవారి దర్శనం

ఇబ్రహీంపట్నం: దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో మండలంలోని పలు గ్రామాల్లో రెండోరోజు సోమవారం ఘనంగా జరిగాయి. వివిధ ఆలయాలు, చలువ పందిళ్లలో గాయత్రీదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పంచామృతాలతో అభిషేకాలు కుంకుమార్చనలు చేశారు. కొండపల్లిలోని విశ్వకర్మ ఆలయంలో కామాక్షి అమ్మవారు, కాచవరం రామలింగేశ్వర ఆలయంలో పార్వతీదేవి, కిలేశపురం గంగానమ్మ ఆలయంలో అమ్మవార్లను గాయత్రీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

గాయత్రీ దేవిగా మహిషాసురమర్దిని

నూజివీడు: శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా పట్టణంలో కొలువైన శ్రీ కోట మహిషాసుర మర్దిని అమ్మవారు సోమవారం శ్రీ గాయత్రీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి అర్చకులు జి.సత్యనారాయణాచార్యులు, జి.వెంకటాచార్యులు పంచామృతాభిషేకం, కుంకుమార్చనలు చేశారు. శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో అమ్మవారు శ్రీ గాయత్రీ దేవిగా దర్శనమిచ్చారు. 32వ వార్డులో ఉన్న దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో కనకదుర్గ అమ్మవారు శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు.

పుట్రేలలో..

పుట్రేల (విస్సన్నపేట): మండలంలోని పుట్రేల గ్రామంలో ఉన్న మారెమ్మ అమ్మవారి దేవస్థానంలో దసరా మహోత్సవం రెండవ రోజు సోమవారం అమ్మవారిని గాయత్రీదేవిగా అలంకరించి, భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

ఆలయ చైర్మన్ కోటగిరి వెంకట సత్యశేష సునీల్ కమార్, ఈఓ యడ్లపల్లి సీతారామయ్య ఏర్పాట్లను పర్యవేక్షించారు.

గంపలగూడెంలో..

గంపలగూడెం: శరన్నవరాత్రి వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో వివిధ ఆలయాలు, కూడలి ప్రాంతాల్లో ప్రత్యేక శిబిరాల్లో రెండోరోజు కార్యక్రమాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పలు ఆలయాల్లో అమ్మవారిని గాయత్రీదేవిగా అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు.



నూజివీడులోని మహిషమ్మ ఆలయంలో గాయత్రీ దేవిగా కోట మహిషాసురమర్దిని

నెమలిలో ధాన్యలక్ష్మీదేవిగా..

నెమలి(గంపలగూడెం): పాడి పంటలు సమృద్ధిగా సమకూర్చాలంటూ నెమలి వేణుగోపాలస్వామి ఆలయంలో శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా భక్తులు సోమవారం ధాన్యలక్ష్మీదేవిని పూజించారు. ఆలయ ప్రధాన అర్చకులు గోపాలచార్యులు అర్చక బృందంచే రాజ్యలక్ష్మీ దేవికి ధాన్య లక్ష్మి అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమపూజ జరిపారు.

ఆగిరిపల్లిలో..

ఆగిరిపల్లి: ఆగిరిపల్లిలోని వరాహ పుష్కరణి వద్ద ఉన్న కనకదుర్గ ఆలయంలో అమ్మవారు సోమవారం గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు కుంకుమ పూజలు నిర్వహించారు.

చాట్రాయిలో..

చాట్రాయి: దేవీ నవరాత్రులు సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం అమ్మవారు శ్రీ గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు పూజలు చేశారు.



నెమలిలో ధాన్యలక్ష్మీ అలంకరణ



కొండపల్లి విశ్వకర్మ ఆలయంలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

బలివేలో..

బలివే(ముసునూరు): దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకుని రెండో రోజున లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి మహిళలు పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. సోమవారం ఉదయం, రాత్రి బలివేలోని చారిత్రక ప్రసిద్ధ బలే రామలింగేశ్వ స్వామి దేవస్థానంలోని రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో ఈఓ ఆకుల కొండలరావు ఆధ్వర్యంలో అర్చకులు చావలి అమర్‌బాబు సామూహిక కుంకుమ పూజలు, అర్చనలు నిర్వహించారు.

సేంద్రియ కూరగాయల స్టాల్ ప్రారంభం

నూజివీడు: సేంద్రియ కూరగాయలు, పదార్థాలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఏడీఏ జి.వి ద్యాసాగర్ అన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో జెడ్పీఎన్‌ఎఫ్ పథకంలో భాగంగా సోమవారం ఆర్గానిక్ వెజిటబుల్ అండ్ గ్రోసరీస్ స్టాల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ఎలాంటి రసాయన ఎరువులు, పురుగుమందులు ఉపయోగించకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించిన ఆర్గానిక్ కూరగాయలను తినడం వల్ల వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ అనేక వ్యాధులు మన దరిచేరకుండా కాపాడతాయన్నారు. స్టాల్‌ను ప్రతి సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేస్తామన్నారు. ఏఓ చాముండేశ్వరి పాల్గొన్నారు.



సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో స్టాల్‌ను ప్రారంభిస్తున్న ఏడీఏ విద్యాసాగర్